క్లుప్తంగా

వినాయకుడికి పూజలు



పూజల్లో పాల్గొన్న మధుమతిరెడ్డి

హిందూపురం అర్బన్: చౌళూరులో ప్రతిష్ఠించిన గణేష్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకురాలు మధుమతిరెడ్డి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సర్పంచ్ నంజప్ప, తలారి నరసింహప్ప, లింగప్ప, సుధాకరరెడ్డి, మధుసూదన్ స్వామి, యోగేష్ పాల్గొన్నారు.

శిరివరం విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ చూపిన విద్యార్థులతో పాఠశాల హెచ్‌ఎం, పీఈటీ

లేపాక్షి: హిందూపురం నియోజకవర్గ స్థాయిలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) క్రీడా పోటీల్లో శిరివరం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు రవిశంకర్, ఫిజికల్ డైరెక్టర్ సంపత్‌కుమార్ గురువారం తెలిపారు. త్రోబాల్ పోటీల్లో సారాభాను, మైత్రి, వాలీబాల్ పోటీల్లో గాయిత్రీ, బాల్ బాడ్మింటన్‌లో సుషాంత్, మహీధర్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.

దాతల సహకారం అభినందనీయం



మాట్లాడుతున్న లీలావతి

అమరాపురం: గౌడనకుంట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం–1 అభివృద్ధికి దాతల కృషి అభినందనీయమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు కమలమ్మ, లీలావతి అన్నారు. గ్రామానికి చెందిన వీరేష్, ఎన్‌ఆర్‌ఐ సుధాకర్ వెంకటేశ్‌తో మాట్లాడి రూ.2 లక్షల విరాళాన్ని సేకరించి అంగన్‌వాడీ కేంద్రంలో మరుగుదొడ్లు, వాటర్ ఫిల్టర్, ఫ్యాన్లు, వంటగదిలో సెల్ఫ్‌లు ఏర్పాటు చేయించారు. ప్రహరీకి గేటు, భవనానికి పెయింటింగ్ చేయించారు.ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు గురువారం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడ కల్పించిన సదుపాయాలను పరిశీలించారు.

రుణ బకాయిలు వసూలు చేయండి



మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ నరసయ్య

గోరంట్ల: మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణాల వసూళ్లపై డీఆర్‌డీఏ పీడీ నరసయ్య గురువారం స్థానిక వెలుగు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. మండల స్థాయిలో శ్రీనిధి, ఉన్నతి, బ్యాంక్ లింకేజ్ రుణాల చెల్లింపుపై చర్చించారు. ప్రత్యేక శ్రద్ధ పెట్టి పెండింగ్‌లో ఉన్న రుణాల వసూళ్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. డీపీఎం రామిరెడ్డి, ఏసీ రమణప్ప, ఏపీఎం నారాయణ ,సిబ్బంది పాల్గొన్నారు.

30 లోపు పంటలను నమోదు చేయించండి

రొళ్ల: ఈక్రాప్ ప్రక్రియను ఈనెల 30 లోపు పూర్తి చేయాలని ఏఓ రాజ్యలక్ష్మి సూచించారు. రత్నగిరి, దొడ్డేరి ఆర్‌బీకే కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో గురువారం ఆమె పొలం బడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల్లో సాగు చేసిన పంటలను పరిశీలించి సలహాలు, సూచనలను అందించారు. వీఏఏలు పంట నమోదు ప్రక్రియను పూర్తి చేయడంతో పాటు ఈ–కేవైసీని కూడా పూర్తి చేయాలన్నారు. ఆర్‌బీకే, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాధికారి మృతి



శ్రీనివాసులు(ఫైల్)

మడకశిర: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గ్రంథాలయాధికారిగా పని చేస్తున్న శ్రీనివాసులు(56) గురువారం ఉదయం గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. పరిగి మండలం సేవామందిరంలోని స్వగృహంలో గుండెపోటుకు గురైన వెంటనే కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించినా ఫలితం లేకుండా పోయింది. ఐదేళ్లుగా ఈయన మడకశిర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గ్రంథాలయాధికారిగా పని చేస్తున్నారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుజాత, అధ్యాపకులు, విద్యార్థులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించి శ్రీనివాసులు మృతికి సంతాపం తెలిపారు. కళాశాలకు సెలవు ప్రకటించారు.

విఘ్నవినాయకా నమోస్తుతే

హిందూపురం: ప్రథమ పూజ్యుడైన మహాగణపతిని పూజిస్తూ హిందూపురం పట్టణంలో వినాయక ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. వాడవాడలా గజముఖుడ్ని భిన్న స్వరూపాలను కొలువుదీర్చి పూజలు చేస్తున్నారు. వీధుల్లో ఎటుచూచినా పూజలు, భజనలు భక్తి గానాలు వినిపిస్తున్నాయి. ప్రజలు సాయంత్రం వేళల్లో తరలివచ్చి వివిధ మండపాలలో గణముఖుడ్ని సందర్శించి భక్తితో పూజలు చేసి తీర్థప్రసాదాలను స్వీకరిస్తున్నారు. నిర్వాహకులు లడ్డూలు, వివిధ రకాల ప్రసాదాల పంపిణీతోపాటు అన్నదానాలు కూడా నిర్వహిస్తున్నారు.



పాతటూటౌన్ పోలీసుస్టేషన్ వద్ద మూషిక వాహన రథంలో కొలువైన గణాధిపతి



త్యాగరాజనగర్‌లో హనుమ చెంత గణపతి



వాల్మీకిసర్కిల్ వద్ద శివమూర్తి వద్ద ఆశీసుడైన గణపతి



కైలాసపర్వతంపై శివరూప గణపతి



అయ్యప్పగుడి వద్ద ధనుద్ధారి గణపతి



యల్లమ్మగుడివద్ద పంచముఖగణనాథుడు



నింకంపల్లి రోడ్డు వద్ద లారీపై వినాయకుడు



పరిగిరోడ్డు వద్ద శివరూపగణపతి



సీపీఐ కాలనీ వద్ద ఆదిశేష వినాయకుడు

చట్టసభకు మర్యాద ఇవ్వలేని వ్యక్తి ఎమ్మెల్యేనా?

- బాలకృష్ణ తీరుపై మండిపడిన వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దీపిక



మాట్లాడుతున్న హిందూపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టిఎన్.దీపిక

హిందూపురం: చట్ట సభలకు మర్యాద ఇవ్వకుండా అనుచితంగా ప్రవర్తించిన బాలకృష్ణ ఎమ్మెల్యేగా అనర్హులని, ఇలాంటి వారు ప్రజాసమస్యలపై ఏం మాట్లాడుతారని హిందూపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టీఎన్.దీపిక విమర్శించారు. గురువారం పార్టీ ఆఫీసులో ఆమె విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అసెంబ్లీలో ఎప్పుడూ అడుగు పెట్టని బాలకృష్ణ, ప్రస్తుతం తన బావ చంద్రబాబు కోసం అసెంబ్లీ సమావేశాల్లోకి అడుగు పెట్టారన్నారు. ప్రజాసమస్యలు, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఏదైనా మాట్లాడుతారని ప్రజలు భావించారని, అయితే ఆయన తన బావకోసం గళమెత్తి చట్టసభలో అనుచితంగా ప్రవర్తించి తనస్థాయి దిగజార్చుకున్నారని మండిపడ్డారు. బాలయ్య, బాబు హిందూపురానికి ఏలాగు రారని, ప్రజా సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడే ఓపిక అంతకన్నా లేదన్నారు. ఇష్టానుసారంగా వ్యవహరించేందుకు అసెంబ్లీ సినిమా షూటింగ్ స్పాట్ కాదని, చట్టసభలకు గౌరవం ఇవ్వాలని ఆమె హితవు పలికారు. దేవాలయం లాంటి అసెంబ్లీలో మీసం మెలేయడం, అనుచిత సైగలు చేసే వ్యక్తి ఎమ్మెల్యే అని చెప్పుకోవడం దురదృష్టకరమన్నారు. చంద్రబాబు స్కిల్ డెవలప్‌మెంట్ స్కీంలో అవినీతికి పాల్పడ్డారని ఆధారాలతో సీఐడీ అరెస్టు చేస్తే బాలయ్య...తన బావకోసం అసెంబ్లీకి వచ్చి వికృత చేష్టలు చేస్తున్నారని దీపిక మండిపడ్డారు. రిలేదీక్షలు, డ్రామాలు, కూలీ ఇచ్చి ర్యాలీలు ధర్నాలు చేసినంత మాత్రాన చంద్రబాబు అవినీతి సక్రమమై పోదని, మీ డ్రామాలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. హిందూపురం ప్రజలు టీడీపీకి సరైన గుణపాఠం నేర్పుతారన్నారు. ప్రజల మధ్య ఉంటూ కష్టాల్లో తోడుండి, పిలిస్తే పలుకుతూ ఆదరించే వైఎస్సార్‌సీపీని ప్రజలు కోరుకుంటున్నారని దీపిక చెప్పారు.

వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేద్దాం

- జిల్లా జేసీఎస్ కో ఆర్డినేటర్ మారుతిరెడ్డి



మారుతిరెడ్డిని సన్మానిస్తున్న జేసీఎస్ మండల ఇన్‌చార్జ్‌లు

మడకశిర: జేసీఎస్ మండల ఇన్‌చార్జ్‌లు వైఎస్సార్‌సీపీ బలోపేతానికి శ్రమించాలని జిల్లా జేసీఎస్ కోఆర్డినేటర్ మారుతిరెడ్డి కోరారు. గురువారం మడకశిరకు విచ్చేసిన ఆయన ఆర్‌అండ్‌బీ బంగ్లాలో నియోజకవర్గంలోని జేసీఎస్ మండల ఇన్‌చార్జ్‌లతో సమావేశమయ్యారు. సీఎం వైఎస్ జగన్ ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చారని, ప్రజలు వైఎస్సార్‌సీపీ వైపే ఉన్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా మండల ఇన్‌చార్జ్‌లు పని చేయాలని కోరారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులను సమన్వయం చేసుకుని పని చేయాలని కోరారు. వీరందరికీ వంద శాతం బీమా చేయాలని కోరారు. మడకశిర నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జెండా ఎగరాలన్నారు. అనంతరం మారుతిరెడ్డిని సన్మానించారు. జేసీఎస్ కన్వీనర్లు ఈశ్వర్,నాగేంద్రయాదవ్, శ్రీనివాసరెడ్డి, శివకుమార్, శివన్న, శివకుమార్ పాల్గొన్నారు.

క్రీడలపై ఆసక్తి పెంపొందించాలి

పావగడ: విద్యార్థుల్లో క్రీడలపై ఆసక్తి పెంపొందించి జాతీయ స్థాయికి ఎదిగేలా తీర్చిదిద్దే బాధ్యత వ్యాయామ ఉపాధ్యాయులదేనని ఎమ్మెల్యే హెచ్‌వీ వెంకటేశ్ అన్నారు. స్థానిక గురుభవన్ మైదానంలో గురువారం నిర్వహించిన ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థుల తాలూకా స్థాయి పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. తాలూకా స్థాయి నుంచి జిల్లా స్థాయికి చేరుకున్న విద్యార్థులు, పీఈటీలకు ఉచితంగా డ్రెస్ కోడ్ అందిస్తామన్నారు. బీఈఓ అశ్వర్థనారాయణ, బీఆర్‌సీ జీ వెంకటేశ్, వ్యాయామ శిక్షణాధికారి బసవరాజు పాల్గొన్నారు.

చింతచెట్లకు 23న వేలం

గుడిబండ: గుడిబండ గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ స్థలంలో ఉన్న చింతచెట్లను ఈనెల 23వ తేదీ స్థానిక పంచాయతీ కార్యాలయంలో వేలంపాట నిర్వహించనున్నట్లు ఈఓఆర్డీ నాగరాజు నాయక్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ వేలంపాటలో పాల్గొనేవారు రూ.5వేలు ధరావత్తు చెల్లించాలన్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

అమరాపురం: మండలంలోని కెంకెర గ్రామానికి చెందిన రాజన్న అనే వ్యక్తి పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్యకు యత్నించాడు. కుటుంబ కలహాల నేపథ్యంలో గురువారం ఉదయం ఇంటిలోని పురుగుమందు డబ్బా తీసుకొని పొలం వద్దకు వెళ్లి తాగాడు. పక్క పొలంలో పనులు చేస్తున్న వారు గమనించి 108కు సమాచారం అందించారు. సిబ్బంది వచ్చి రాజన్నను మడకశిర ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు బంధువులు తెలిపారు.

జోరుగా 'జగనన్న ఆరోగ్య సురక్ష' సర్వే



రొళ్ల మండలం హొట్టెబెట్టలో వైద్య పరీక్షలు చేస్తున్న ఆరోగ్య సిబ్బంది

రొళ్ల: ప్రజల ఆరోగ్యాల పరిరక్షణకు అమలు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే కార్యక్రమం జోరుగా సాగుతోంది. గుడిబండ పీహెచ్‌సీ డాక్టర్ సౌందర్య, పీహెచ్‌ఎన్ సుధారాణి గురువారం ఆరోగ్య సిబ్బందితో కలిసి హొట్టెబెట్ట గ్రామంలో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల ఆరోగ్య సమస్యల పై వివరాలు సేకరించారు. పంచాయతీ వ్యాప్తంగా 15 రోజుల పాటు సర్వే జరుగుతుందన్నారు.వచ్చే నెల 5వ తేదిన హొట్టెబెట్టలోనే వైద్య శిబిరం నిర్వహించి సర్వేలో గుర్తించిన రోగులకు మెరుగైన చికిత్సలు అందించే కార్యక్రమం చేపడతామన్నారు. హెల్త్ సూపర్ వైజర్ శ్రీలక్ష్మీ, పీహెచ్‌ఎన్ సుధారాణి తదితరులు పాల్గొన్నారు

అమరాపురం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ మునిస్వామి గురువారం సచివాలయం కార్యదర్శులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటి వద్దకు వెళ్లి సర్వే చేయాలన్నారు.

గోరంట్ల: గోరంట్ల సచివాలయ పరిధిలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేను ఎంపీడీఓ రఘునాథగుప్త గురువారం పరిశీలించారు. వలంటీర్లు ప్రతి ఇంటికీ వెళ్లి అయా కుటుంబాల్లో వ్యాధిగ్రస్తులను గుర్తించి అప్‌లోడ్ చేయాలన్నారు.

ఐదుగురిపై కేసు నమోదు

రొద్దం: మండల పరిధిలోని కల్లుకుంట గ్రామంలో బుధవారం సాయంత్రం వినాయక నిమజ్జన సమయంలో జరిగిన ఘర్షణకు సంబంధించి ఐదుగురిపై కేసులు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ కేబీ నాగరాజు గురువారం తెలిపారు. గ్రామాల్లో వినాయక చవితి వేడుకలను ఐకమత్యంగా ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కోరారు.

యూటీఎఫ్ ప్రచార జాతా ప్రారంభం



యూటీఎఫ్ ప్రచార జాతాను ప్రారంభిస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్: యూటీఎఫ్ స్వర్ణోత్సవాల ప్రచార జాతాను గురువారం స్థానిక ఎన్జీఓ హోమ్ వద్ద రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రచార జాతా హిందూపురంలో ప్రారంభమై విజయవాడలో ముగుస్తుందన్నారు. అక్టోబర్ 1న విజయవాడలో సిద్ధార్థ ఆడిటోరియంలో వేడుకలు జరుగుతాయన్నారు. రాష్ట్ర సహాధ్యక్షుడు సురేష్, జిల్లా అధ్యక్షుడు జయచంద్రారెడ్డి, సుధాకర్, ప్రగతి, భూతన్న, బాబు, సీతాలక్ష్మీ, శ్రీనివాసులు, తాహేరా వలీ, మారుతి తదితరులు పాల్గొన్నారు.

మడకశిర: పట్టణంలో గురువారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ నిర్వహించారు. జిల్లా గౌరవాధ్యక్షుడు భూతన్న, స్థానిక నాయకులు మాలింగప్ప, జోగప్ప,ఈశ్వర్, నందప్ప, సుదర్శన్, మహంతేష్ పాల్గొన్నారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తులు

రొద్దం: రొద్దం, తురకలాపట్నం, సానిపల్లి, ఎం.కొత్తపల్లిలో ఖాళీగా ఉన్న గ్రామ వలంటీర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీఓ రాబర్ట్‌విల్సన్ గురువారం తెలిపారు. ఈ నెల 26 లోపు ఆన్‌లైన్‌లో దరకాస్తులు చేసుకోవాలని చెప్పారు. 18 సంవత్సరాలు నిండి, 35 ఏళ్ల లోపు ఉండి, టెన్త్ ఉత్తీర్ణత సాధించిన స్థానికులు అర్హులన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఈనెల 27న ఇంటర్వ్యూలు జరుగుతాయన్నారు.

• వైభవంగా జ్యోతుల ఉత్సవం





మహాలక్ష్మీదేవి ఉత్సవ విగ్రహం, ఊరేగింపుగా జ్యోతులు మోసుకువస్తున్న మహిళలు

రొళ్ల: మండల పరిధిలోని అప్పేపల్లి గ్రామంలో కొల్హాపురి మహాలక్ష్మీదేవికి గురువారం జ్యోతుల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రత్నగిరి నుంచి ఊరేగింపుతా తీసుకొచ్చిన కొల్హాపురి మహాలక్ష్మీదేవి ఉత్సవ విగ్రహాన్ని గ్రామ నడిబొడ్డున కొలువుదీర్చారు. మహిళలు నియమనిష్ఠలతో బియ్యం పిండితో చేసిన జ్యోతులను మేళతాళాలు, మంగళవాయిద్యాలతో వచ్చి అమ్మవారికి జ్యోతులు సమర్పించారు. అర్చకుడు జ్ఞానేంద్రబాబు తీర్థప్రసాదం అందజేశారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

లారీ ఓనర్లు, డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి



ట్రక్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బోర్డును ఆవిష్కరిస్తున్న వేణురెడ్డి

హిందూపురం: లారీ ఓనర్లు, డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి సహకారం అందజేయడంతో పాటు ప్రభుత్వం ద్వారా అందాల్సిన ప్రయోజనాలను సత్వరం అందేలా కృషిచేస్తామని హిందూపురం వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకుడు వేణురెడ్డి అన్నారు. గోళ్లాపురం గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన గోళ్లాపురం ట్రక్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌ను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. లారీ ఓనర్స్, డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి సంబంధింత అధికారులతో చర్చిస్తామన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ హిందూపురం ప్రజల సమస్యలు పట్టించుకోలేదన్నారు. ప్రజల మధ్య ఉన్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థిని గెలిపించుకోవాలన్నారు. సర్పంచ్ దేవరాజు, వైస్ సర్పంచ్ సనావుల్లా, రంగనాథ్, వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీరాంరెడ్డి, తిప్పేరుద్రయ్య, రవీంద్రారెడ్డి, లారీ అసోసియేషన్ ప్రెసిడెంట్ హుమయూన్, మాజీ సర్పంచ్ నాగార్జున, శివ పాల్గొన్నారు.

గంగ ఒడికి గణనాథుడు



మడకశిర మండలం హరేసముద్రంలో గణపయ్యను నిమజ్జానికి తీసుకెళ్తున్న దృశ్యం



పరిగి: సీతారామపురంలో



సోమందేపల్లిలో ఊరేగింపు

మడకశిర రూరల్/ సోమందేపల్లి/పరిగి: మూడు రోజులుగా పూజలందుకున్న గణనాథుడు గంగ ఒడికి చేరాడు. మడకశిర, సోమందేపల్లి, పరిగి మండలాల్లో గురువారం గణేష్ నిమజ్జనాలు కోలాహలంగా జరిగాయి. మండపాల్లో కొలువైన గణనాథులకు విశేష పూజలు నిర్వహించిన నిర్వాహకులు విగ్రహాలను ట్రాక్టర్లపై ఉంచి ఊరేగింపుగా తీసుకెళ్లి చెరువులు, కాలువల్లో నిమజ్జనం చేశారు. మేళతాళాలు, డప్పు వాయిద్యాల మధ్య యువత నృత్యాలు చేస్తూ జైజై గణేషా, బైబై గణేషా అంటూ నినాదాలు చేశారు.



కేరింతలు కొడుతున్న మహిళలు



వినాయకున్ని నిమజ్జనం చేస్తున్న దృశ్యం

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ

హిందూపురం టౌన్: పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ, చిన్నపిల్లల వైద్యులు కేశవులు, సీడీపీఓ రెడ్డిరమణమ్మ అన్నారు. గురువారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో అంతర్జాతీయ చిరుధాన్యాల మాసోత్సవాలను సీడీపీఓ రెడ్డిరమణమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణులు, బాలింతల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తోందన్నారు. గర్భిణులు, బాలింతలు ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, చిరుధాన్యాలతో కూడిన పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలకు వంటల పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. సూపర్‌వైజర్లు శాంతి, అనిత, జయమ్మ పాల్గొన్నారు.

మడకశిరరూరల్: కల్లుమర్రి పంచాయతీ స్థాయి పౌష్టికాహార మాసోత్సవాలు, సీమంతాల కార్యక్రమాన్ని గురువారం ఎల్లోటి అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించారు. సీడీపీఓ నాగమల్లేశ్వరి హాజరై గర్భిణులకు మంతాలు నిర్వహించారు. పౌష్టికాహారం, తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ శంకరమ్మ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

మడకశిర: మడకశిర, గుడిబండ ఐసీడీఎస్ ప్రాజెక్ట్‌ల పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులకు అర్హులైన అభ్యర్థులు ఈనెల 29 సాయంత్రం 5గంటల్లోగా దరఖాస్తులు చేసుకోవాలని మడకశిర ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ నాగమల్లేశ్వరి గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో కోరారు.మడకశిర ప్రాజెక్ట్ పరిధిలో 11, గుడిబండ ప్రాజెక్ట్ పరిధిలో 3 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. దరఖాస్తుదారులు 10వ తరగతి పాసై స్థానికులై ఉండాలని తెలిపారు. దరఖాస్తులను అభ్యర్థులు ఆయా ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయాల్లో ఇవ్వాలని కోరారు.

ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలు..

అంగన్‌వాడీ కార్యకర్తల పోస్టులు: మడకశిర–8వ సెంటర్ (ఓసీ), బల్లేకట్ట మినీ (ఓసీ)

సహాయకుల పోస్టులు: దాసేగౌడనహళ్లి(ఓసీ), నరసంబూది–1(ఓసీ), ఆర్‌అగ్రహారం(ఓసీ), గోవిందాపురం (ఓసీ), దాసలయ్యపాళ్యం(ఎస్సీ), కొలిమిపాళ్యం(ఓసీ), డీఎస్‌పాళ్యం(ఓసీ), డీఈచలడ్డి(బీసీ–బీ), మడకశిర–4(బీసీ–ఏ), మడకశిర–9(ఎస్సీ), పేలుబండ(ఓసీ),అమరాపురం–4(ఎస్సీ)

హిందూపురం టౌన్: హిందూపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు సీడీపీఓ రెడ్డిరమణమ్మ పేర్కొన్నారు. మణేసముద్రంలో మినీ అంగన్‌వాడీ కార్యకర్త పోస్టు(ఎస్సీ) 1, అంగన్‌వాడీ సహాయకుల పోస్టులు ఏడు ఉన్నాయన్నారు. హిందూపురం ఎస్.సడ్లపల్లి–1 (ఓసీ), కంచి కామాక్షి కల్యాణమండలం–2 (ఓసీ), న్యూ హస్నాబాద్–3లో (బీసీ–ఈ), లేపాక్షి మండలం చోళసముద్రం–1లో వీహెచ్, చిలమత్తూరు మండలంలో దేమకేతేపల్లి–1లో (బీసీ–డీ), చేనేపల్లిలో (బీసీ–ఏ), హుసేన్‌పురంలో (ఓహెచ్) ఉన్నాయన్నారు. వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

గోరంట్ల: డీ గంగంపల్లి అంగన్‌వాడీ కార్యకర్త పోస్టుతో పాటు మల్లాపల్లి, బూచేపల్లి, కరావులపల్లి తండా, వానవోలు ఒకటో అంగన్‌వాడీ కేంద్రంలోని అయా పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సీడీపీఓ అనురాధమ్మ తెలిపారు.

ప్రధాని నరేంద్రమోదీతోనే దేశాభివృద్ధి



నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

హిందూపురం టౌన్: ప్రధాని నరేంద్రమోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు రవితేజారెడ్డి ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు జీఎం శేఖర్, మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్ డైరెక్టర్ రమేష్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర విశేష సంపూర్ణ అభియాన్ కన్వీనర్ మేడికుర్తి హరి, రాష్ట్ర నాయకులు రమణరెడ్డి, కౌన్సిలర్ అంజలి మాట్లాడుతూ నరేంద్ర మోదీతోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదం పొందేలా చేశారని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ కార్యదర్శి విశ్వనాథ్, డాక్టర్ ప్రశాంత్, ఓబీసీ మోర్చా జోనల్ ఇంచార్జ్ అమర్‌దేవేంద్ర, నాయకులు నగేష్, శివప్ప, శకుంతలమ్మ, మహాలక్ష్మీ, శిరీష, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

'పల్లె వెలుగు'లో ప్రయాణిస్తే బహుమతులు

లేపాక్షి: హిందూపురం–కొడికొండ చెక్‌పోస్టు మధ్య సంచరించే ఆర్టీసీ పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణించి బహుమతులు అందుకోవాలని హిందూపురం డిపో మేనేజర్ అంపన్న, లేపాక్షి ఆర్టీసీ కంట్రోలర్ బాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికులు బస్సు దిగిన తర్వాత టికెట్ వెనుక పేరు, చిరునామా, ఫోన్ నెంబరు రాసి బస్టాండ్‌లోని గిఫ్ట్ బాక్సులో వేయాలన్నారు. ప్రతినెల 15వ తేదీ లక్కీడ్రా ద్వారా బహుమతి అందజేస్తారన్నారు. ఈ గిఫ్ట్‌ను వైష్ణవి ఆసుపత్రి డాక్టర్ వి.అనీల్ స్పాన్సర్ చేస్తారన్నారు. ఈఅవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.